ముక్తీశ్వర శతకము

13317

ఓం

ముక్తీశ్వర శతకము.

ముదిగొండ బసవయ్య శాస్త్రిచేతను
కొండపల్లి లక్ష్మణపెరుమాళ్లరావు చేతను
రచియింపఁబడి

గరికె సత్యనారాయణచేఁ
బ్రచురింపఁబడియె.

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు
బి. కే. స్వామిచే
ముద్రింపఁబడియె.

శ్రీ

శ్రీసద్గురుభ్యోనమః

ఓం

ముక్తేశ్వర శతకము.



మత్స్యాద్యజగన్మహారూప విబుధశ్రేణీనుతప్రాభవా
కామక్రోధమదాద్యరిప్రకరసంహారాదనా సద్రుచీ కా
భూమానందనగానరాదసంభరితమాంత్స్వాంబు లోకేశ్వర
శ్రీముక్తేశ్వరపుణ్యనామ హర గౌరీనాథ ముక్తేశ్వరా.

శా. నీసేవల్ స్తుతులున్ నతుల్ గృతులు నిష్ఠాద్రిప్రభావంబుఁ జే
రానన్ వర్ణనచేయఁ బూనుటకు నామ్నాయంబులే క్రిందుమీఁ
దై సాగింపఁగ లేక యుండ నిఁక మాంకా చెప్పఁ బూనన్ రసా
భాసం బౌటకె కాక నే మయిన సంభావించె ముక్తేశ్వరా. 2

మ. కవితామాధురి మెచ్చి భూధవులు సత్కారంబులన్ జేయుఁ గా
దనరన్ బండితు లీరసజ్ఞతను సంపన్నయంచు శ్లాఘించి గౌ
రవమున్ గూర్పఁగఁ గా దిఁకే నను ముఖప్రశంసనాస్థంబు ని
స్తవమున్ బద్యశతంబుగా సలుప నిచ్చల్ పూని ముక్తేశ్వరా. 3

మ. సరసం బంచు విలాస మంచు మొదలే • చాతుర్య మేపార న
క్కఱమాలినబూతుపద్యములఁ జక్కన్ బెట్టి పాత్రంబుగా
దొరలుం దాతలమెప్పుకోలునకు నెంతే నోరు పాఱ్సెయుకం
కై రసంబో విరసంబొ చెప్పితిమి నిన్నే నమ్మి ముక్తీశ్వరా. 4

మ. రస మెట్లున్నను లక్షణంబునను శాస్త్రంబందొ భావోక్తినో
దొసఁగుల్ చాలఁ బొసంగనచ్చు నయినన్ • దోషఘ్న మాసీస్తన
ప్రస్మృతిన్ దాఁ బరుసంబునన్ గలసి స్వర్ణంబై నలోహస్థితిన్
బస గాంచన్ గల దీకృతీంద్రము శుచిత్వం బంది ముక్తీశ్వరా. 5

శా. అంతో యింతయొ గానమో కవనమో • యభ్యాసమై సజ్జన
స్వాంతంబుల్ చిగురింప నీ స్తుతి రసాస్వాదంబుగాఁ గూర్చి ని
శ్చింతన్ గాత్రము జంత్రముం గలిపి దృష్టి న్నీపదాబ్జంబులన్
గంతుల్ వేయఁగఁ బాటఁ బాడ నిఁక జన్మం బున్న ముక్తీశ్వరా.

శా. ఓ కల్యాణగుణాకరా పురహరా • యో భక్తసంరక్షకా
యో కారుణ్యమయస్వరూప వరదా • యో దైత్యవిధ్వంసకా
యో కంజాప్తశశాంకవహ్నినయనా • యో మోక్షసంధాయకా
యో కైలాసనివాస దోషహరణా • యో దేవ ముక్తీశ్వరా. 7

శా. దైన్యార్తుఁడ వంచు భక్తజనసంత్రాణుండ వంచున్ గృపా
భావంబున్ వెలిఁ బుచ్చువాఁడ వనుచున్ • బల్మారు నీభక్తులున్
గైవారంబులు సేయుచుంటఁ గని నిక్కంబంచు ధైర్యంబునన్
దేవా నిన్నెద నమ్మి నిత్యమును భక్తిన్ గొల్తు ముక్తీశ్వరా. 8

మ. జగమన్ పద్మము పుట్టె నీహృదయకాసారంబునన్ దాన నా
నిగమంబుల్ నిగమాంతముల్ విరిసి తేనెల్ వాఱ భృంగాళినాఁ
దగు నీభక్తగణంబు తన్మధువు నాస్థన్ గ్రోలి నీనామ మిం
పుగ గానం బొనరించుకంటెఁ గలదే • పుణ్యంబు ముక్తీశ్వరా. 9

మ. ప్రకృతిప్రాభవహేతుభూత మగుదివ్యచ్ఛక్తి నర్ధాంగమం
దకలంకప్రతిభన్ ధరించి తగ నిర్వ్యాజానుకంపామతిన్
సకలస్థావరజంగమాత్మకజగత్సంత్రాణపారీణతా
ప్రకటప్రక్రియ విస్తరించితివి నిన్ భావింతు ముక్తీశ్వరా. 10

శా. లోకాధీశుఁడవై సమస్తమునిసుశ్లోకుండవై యుండునీ
వే కించిత్జ్ఞునిబోలె భిక్షుకుఁడ వైతే నీకు దాసుండ నా
నా కీసంపద లేల తుచ్ఛసుఖసంధానంబు లేలా భవ
చ్ఛ్లోకజ్ఞానము సద్విరాగమును జాలుం జుమ్మ ముక్తీశ్వరా. 11

శా. రాకల్ లంచ మొసంగ లే నతిదరిద్రుండ న్నినుం గాంచువి
ద్యాకౌశల్యము లేను లేదు తనుదార్ఢ్యం బైనఁ బుణ్యస్థలుల్
నాకుం బోవఁగ నింక నే మనుచు నిన్నాశ్రింతు మోక్షంబు ని
త్యాకారా యిఁక నీ వెఱుంగని ప్రమేయం బెద్ది ముక్తీశ్వరా. 12

మ. జననం బందినదాది దుష్కృతము లశ్రాంతంబుఁ గావించుచున్
దినముల్ పుచ్చుచునుంటి నింతదనుకన్ దేవా భవద్దివ్యమూ
ర్తిని నే నెవ్విధిఁ గాంచ నేర్తు నధికార్తిన్ గుంవఁగాఁ జాల నిం
క ననున్ బ్రోవఁగ రమ్ము భక్తజనరక్షాదక్ష ముక్తీశ్వరా. 13

శా. ఇందే యుంటివొ యెందు నుంటివొకొ నాకీ వెందుఁ గాన్పింప వీ
యాందోళంబున గ్రుందె డెందము మహాత్మా! సత్కృపన్ బూనియు
స్పందజ్ఞానము నా కొసంగు మిఁక నేసందేహముల్ లేక యా
నందంబున్ గొని నీదుసన్నిధిని జెందన్ వత్తు ముక్తీశ్వరా. 14

మ. పరలోకైకసుఖంబు నొందుటకునై వాంఛించితిన్ గాని త
త్పరతన్ గర్మచయాతిబద్ధుఁడను నేఁ బంచాగ్నిమధ్యంబునన్
జిరకాలంబుఁ దపంబుఁ జేయఁ గలనా చిద్రూప సర్వేశ నీ
చరణాబంబుల నమ్మియుంటి నిఁక మోక్షం బిమ్ము ముక్తీశ్వరా. 15

శా॥ సర్వారిష్టము సర్వకిల్బిషవిలా•సస్థాన మాద్యంతము
వ్పర్వాభీలము దుఃఖమూలము మహా•త్మాతానుభూతంబు దు
ర్గర్వోత్కంఠము దేహయాత్రను బొన•ర్పం జాల నొక్కింతయున్
నిర్వాణంబును నాకొసంగుము దయన్ • సేవింతు ముక్తీశ్వరా॥

మ. నిను నిందింపుచు నీకథల్ వినక నీ• నేతృత్వదాతృత్వముల్
మనముం దెంచక నీదుభక్తులను బో•లం జూడకే దూఱుచుం
డినదుష్కర్మధురంధరుండు నరకా•గ్నిం దగ్ధుఁడై పోవు నీ
వన సామాన్యుఁడవా నిజాంఘ్రిగతభ•క్తాసక్త ముక్తీశ్వరా. 17

శా॥ ఎన్నో జన్మము లెత్తియుంటి నిఁక ముం • దెన్నెన్ని జన్మంబు లీ
తెన్నన్ బొందఁగ నుంటినో యెఱుఁగ నో•దేవా యిఁకన్ జాలు నీ
బన్నంబుల్ బడఁ జాల నన్నుఁ గృపతోఁ • బాలింపు మో తండ్రి నీ
కన్నన్ వే రొకదిక్కు లే రెవరు లో•కారాధ్య ముక్తీశ్వరా॥ 18

శా॥ యుక్తాయుక్తవివేచనానుభవసం•యుక్తోత్తమజ్ఞాను లా
ముక్తిన్ గోరి భవన్నిర్మలపదాం•భోజాతపూజాలస
ద్రక్తిన్ దన్మయులై సదా నిను మదిన్ • ధ్యానింతురో యట్టిస
ద్వ్యక్తిన్ నాకు నొసంగు మయ్య నిను నేఁ•బ్రార్థింతు ముక్తీశ్వరా॥

మ. భవదీయం బగుపాదపద్మముల శుం•భద్భక్తి ధ్యానించు ని
త్యవివేకస్ఫురణంబుఁ గాంచఁ గలభా•గ్యం బెట్లు చేకూరు ప్రా
గ్భవమం దేనికృతిం బొనర్చితినొ యు•క్తజ్ఞానసంపూర్ణమై
భవము న్నాకు నొసంగు మయ్య నిను నేఁ•బ్రార్థింతు ముక్తీశ్వరా॥

మ॥ జలధిం ద్రచ్చఁగ శక్తి లేదు విసమున్ • సాధించి యర్పింప దు
ర్బలుఁడన్ జేలము గాఁగ నీకుఁ బులిచ•ర్మం బెట్లు తే నేత్ర భూ
షల మైఁ బెట్టెద మన్నఁ గాని ఫణివా•సం బెట్లు పో నేను బూ
జల నిం కేవిధి సేతు వందన మిదే • సైరింపు ముక్తీశ్వరా॥ 21

శా॥ ఆపాతాళవియత్ప్రవృద్ధభవదీయాకార మాద్యంతవి
క్షేపాయైకరతిన్ హరిద్రుహిణు లత్యుత్సాహసంరంభముల్
దీపింపన్ గిటిహంసరూపములఁ బృథ్వీవ్యోమముల్ ద్రవ్వి చూ
పోపన్ జాలక యుండ నేఁ గనుట యెట్లో తెల్పు ముక్తీశ్వరా॥

మ॥ తలఁపుల్ మీఱి క్షణక్షణంబునకుఁ జిత్తం బాక్కటిక్రై నను
గలుషార్తిన్ బడఁ ద్రోసి నిత్యసుఖసంధానంబునుం జేయుని
శ్చల మానీపదభక్తి పోనడచె నాశాపాశముల్ త్రెంచి ని
ర్మలభక్తిం బురికొల్పి ప్రోవఁ గదె ప్రేమన్ నన్ను ముక్తీశ్వరా

మ॥ భరమై నట్టిస్వకుక్షిపోషణకు నేవం బైనకార్యంబు లే
త్తెఱఁ గావించి శరీరయాత్ర నొకమాడ్కిన్ సల్పుచున్ దానినే
స్థిర మంచెంచి భవత్సహాయమును బ్రార్థింపంగ లేనైతి నీ
శ్వర నామాశ్రయముఁ బాపి నన్నికను బ్రోవన్ రావె ముక్తీశ్వరా॥

శా॥ అజ్ఞానాంధతమోవిశేషమున మాయాలీలలం జిక్కి నీ
యాజ్ఞల్ మీఱి మృషాసుఖంబులకు లోనై గర్వమున్ జెంది బ్ర
హ్మజ్ఞుల్ లేరని నిశ్చయించితి మనోన్మత్తుండనై యింక నన్
దజ్ఞుం జేసి క్షమించి ప్రోవఁ గదవే నాతండ్రి ముక్తీశ్వరా॥ 25

శా॥ అయ్యా యమ్మ యటంచు నిన్నుఁ బలుమా ర్లర్థించి వేసారితిన్
గుయ్యాలింప విదేల యయ్య భువి దిక్కున్ మ్రొక్కనున్ లేసినే
నయ్యా నీకుఁ బరీక్ష సేయ నిది యేమన్యాయమో యయ్య రా
వయ్యా మ్రొక్కెద నయ్య ప్రోవఁ గద మయ్యా నన్ను ముక్తీశ్వరా.

మ॥ కరమందున్ గనకాచలంబు రజతాగ్రావంబు పీఠంబు కి
న్నరనాథుండు సఖుండు కల్పతరుచింతారత్నగోశ్రేష్ఠముల్
స్థిరమై యుంట నసింప నే మొసఁగి తృప్తిన్ జేతు భక్తాపహ
ద్వరచిత్తాబ్జ! మొసంగెదన్ గొనుము మత్స్వాంతంబు ముక్తీశ్వరా

మ॥ ఘనమోహాటవిఁ జిక్కి చిత్తము వనౌ•కంబట్లు కాంతాజన
స్తనశైలంబులఁ జిమ్ములాడుచు దురా•శాశాఖలం దూఁగుచుం
డెను జేఁ జిక్కక నాకు భక్తియను త్రా•టిం గట్టి యాజ్ఞానువ
ర్తినిగాఁ జేకొను మయ్య మ్రొక్కెదను గౌ•రీనాథ ముక్తీశ్వరా॥

మ॥ తరమే నిన్ను నుతింప భక్తవరదా • దైత్యేంద్రుఁ డొక్కండు దు
ర్భర మాఘోరతపం బొనర్చి తనద్వా•రంబునఁ గాపుంటకున్
వరమున్ వేఁడఁగ బంటవై వెడలి త•ద్వారంబు గాపుండి తీ
వరియున్ భక్తులపట్టుఁగొమ్మ వని నేఁ • బ్రార్థింతు ముక్తీశ్వరా॥

మ॥ లలితాల్యాన్నసుగంధమాల్యవసనా•లంకారసంపత్ప్రభా
కలనన్ భక్తుల నెల్లఁ దన్పి విసమే • గ్రాసంబు పెన్ బూది మై
నలఁదన్ గంధము భూషణాళి ఫణముల్ • వ్యాఘ్రాజినం బంశుకం
బలరన్ గట్టి చరించు నిస్పృహవశో•క్యం బౌనె ముక్తీశ్వరా॥ 30

మ॥ కలనైనన్ జవరాండ్రఁ గూడఁ బొలయ•ల్కల్ దీర్పఁగా నైన న
వ్వులకైనన్ దనప్రాణమానధనముల్ • పోవంతకష్టంబులే
తలఁపైఁ గూలఁగనీ యసత్య మణుమా•త్రంబైన రా నీకఁ దా
నిల సత్యంబు వచించునో యతఁడె నీ•కిష్టుండు ముక్తీశ్వరా॥ 31

మ॥ తనప్రాణంబున నెంతతీపి కలదో • తథ్యంబుగా నట్టిదే
మనె జీవంబుల నన్నిటిన్ గనుచు సం•భావించి దుఃఖింపఁ దా
నును దుఃఖింపుచు నవ్వ నవ్వును దా•నున్ నవ్వుచున్ శక్తి యుం
డినమాత్రంబున సేవఁ జేయునతఁడే • నిన్ జూచు ముక్తీశ్వరా॥ 32

మ॥ ఒకకొన్నాళ్ళను గ్రిందుమీఁ దెఱుఁగఁ గే • నూరెల్ల నావాడగా
రక మావేషములన్ ధరించి తనుదా•ర్ఢ్యం బంతయున్ గ్రుంగ ని
న్నికవాటంబులలో తీసి చూచి యటుపై•నిన్ గంగలోఁ గ్రుంకినన్
సుకృతుం డౌనె యనాత్మశుద్ధి యెపుడున్ • శోధింప ముక్తీశ్వరా॥

మ॥ పుడమిన్ గొందఱు పొట్టకూటికయి యే◆వో వెఱ్ఱివేదాంతముల్
బడబళ్ళాడ నుపన్యసింపుచు వచః◆ప్రాగల్భ్యతన్ దైవమున్
బొడఁగాన్పింపఁగఁ జేతు మంచు జనులన్◆మోసంబునన్ ముంతురా
వెడఁగుల్ చూచిరె నీదురూపమును నే◆వేళైన ముక్తీశ్వరా॥ 34

మ॥ అడియాసన్ బడి పొట్టకూటి కెడా◆విద్యాప్రాభవం బంది యె
వ్వఁడో తచ్చిత్రవిచిత్రముల్ సలుప వ◆హ్వా యంచు శ్లాఘింతు రీ
పుడమిన్ మానవు లట్టిమూఢులొ సతం◆బున్ నీవు మాత్సృష్టి నే
ర్పడని స్సాంద్రవిచిత్రవై శిరులఁ దా◆ల్పం బోరు ముక్తీశ్వరా॥ 35

మ॥ అరిషడ్వర్గగజంబు లుద్ధతి మదీ◆యంబైనహృద్వారిజా
కరముం జేరుచు సద్గుణాబ్జములఁ బో◆కార్పం దొడంగెన్ బరా
త్పర! వాసిం దునుమాడు మయ్య గజదై◆త్యధ్వంసి నీ వంచు న
క్కఱతో వింటిని దిక్కు నీవ కద లో◆కారాధ్య ముక్తీశ్వరా॥ 36

మ॥ పరిగాంభీర్య మగడ్తయై ధృతియె వ◆ప్రప్రాతమై సద్గుణో
త్కరముల్ సైన్యములై నిజేంద్రియములే◆ ద్వారంబులై తావక
స్మరణజ్ఞానమె ద్రవ్యమై యలరున◆స్మత్స్వాంతదుర్గంబునన్
గరుణం గాపురముండు మెప్పుడును దు◆ర్గాసక్త ముక్తీశ్వరా॥ 37

మ॥ తనకున్ క్రోధము మంత్రి లోభము ధనా◆ధ్యక్షుండు మోహంబు తం
త్రనియంత్ర్యంపు మదంబు న్యాయపతి మా◆త్సర్యంబు సేనానిగాఁ
దనరన్ గామువిభుండు రాజ్యము గమ◆త్స్వాంతంబుఁ బాలింపుచుం
డెను గామారివి వాని గెల్చికొను తం◆డ్రీ నీవు ముక్తీశ్వరా॥ 38

మ॥ అరయన్ సత్వరజస్తమంబు లవి ప్రో◆ళ్ళై మూఁడుఁ బెంపొంది దు
స్తరపాపౌఘనిశాచరావృతములై ◆ సన్మార్గరోధంబుగా
స్థిరతం గాంచెను నాహృదంతరమునన్ ◆ శీఘ్రంబ మాయింపుమా
పురసంహార మొనర్చి నాఁడ వఁట యే◆పుం జూపి ముక్తీశ్వరా॥39

మ॥ నరుఁడై పుట్టినదానికిన్ ఫలము సుజ్ఞానామృతాస్వాదనా
పరవశ్యుండగుచు సత్కథానుచరుఁడై వైరాగ్యసంప్రాప్తసౌ
ఖ్యరతుండై భవదీయభక్తుఁడయి వీఁకన్ ముక్తి కాంతామనో
హరుఁడౌటే కద తత్ఫలంబు దయసేయన్ రాదె ముక్తీశ్వరా॥

మ॥ చిరకాలంబున నావిశుద్ధహృదయక్షేత్రంబునన్ బుట్టియున్
దురితారణ్యము బాగుగాఁ బెఱిఁగి యెంతో భీకరం బయ్యె సు
స్థిర మయ్యెన్ బరమేశ దాని నిఁక భస్మీభూతమున్ జేయుమా
కరుణన్ నీ దగుఫాలనేత్రదవమున్ గల్పించి ముక్తీశ్వరా॥ 41

మ॥ అణువైనన్ బరమాణువైన భవదీయాకారరేఖావిచా
రణపాత్రం బగు నిన్నుఁ జూడఁ గలమార్గం బెద్ది యో చూపి కా
రణభూతాత్ముఁడవైన నీదరిని జేరం గల్గుదీక్షావిచ
క్షణమున్ నాకు నొసంగుమయ్య నిను నిచ్చల్ గొల్తు ముక్తీశ్వరా

మ॥ భవదీయం బగువిశ్వరూపమును సంభావించుహృత్పంకజమున్
భవదీయం బగునామసంస్మరణ మొప్పం జేయువాక్చాతురిన్
భవదీయం బగుసన్నిధానమున సేవల్ చేయుసద్భాగ్యమై
భవమున్ నాకు నొసంగుమయ్య నిను నేఁ బ్రార్థింతు ముక్తీశ్వరా॥

శా॥ పానీయంబులు గ్రోలుచో మెసవుచో వ్యాపారముం జేయుచో
నానాభోగము లందుచోఁ దలఁచుచో నైపుణ్యమున్ గాంచుచో
జ్ఞానానందము నందుచో సకలసంస్కారంబులం బొందుచో
నీనామస్మరణంబు సేతు నిఁకఁ దండ్రీ ప్రోవు ముక్తీశ్వరా. 44

మ॥ కలవో లేనివో కొన్ని కొండెములు సాక్షాత్కార మానట్టులన్
బలుకుల్ దేనియ లొల్క భూభుజుకడన్ బల్ మెప్పుగాఁ జెప్పి లో
కులకొంపల్ దెగముంచి నన్నెనకుదంతుల్ లేరటంచున్ మహా
బలగర్వంబున విఱ్ఱవీగి నినుఁ దల్పన్ లేను ముక్తీశ్వరా॥ 45

మ॥ దయతోఁ రమ్మని చేరఁ బిల్వ దలఁకున్ దా డెక్కెన న్లెక్క ని
ర్భయతన్ సర్వము తానె కాఁ దలఁచి గర్వప్రాభవోపేతదు
ర్ణయవృత్తిన్ విభు మోసగించి బహుళార్థగ్రాహియై నక్కరీ
తియె కాంక్షించెడుద్రోహి ఘోరనరకార్తిన్ గుందు ముక్తీశ్వరా॥

మ॥ పరసౌఖ్యంబున కోర్వలేక దురితస్వాంతంబునన్ బద్ధమ
త్సరమున్ బూని కుయుక్తులన్ సలిపి మిత్రద్రోహముం జేసి యె
ల్లరకున్ గంటకుఁడై ధనార్జనకుఁ గాలంబున్ వృథాపుచ్చుభూ
సురతామాత్రము పుణ్య మిచ్చునె ముముక్షుల్ మెచ్చ ముక్తీశ్వరా॥

మ॥ స్తవనీయుం బగువిద్య నేర్చి సుకవీంద్రస్తుత్యుఁడై సర్వశా
స్త్రవిరాజద్ధిషణాపరుం డయి జగచ్చక్రంబు లల్లాడఁ జే
సి విధిం డీకొని సృష్టి కెల్లఁ బ్రతిసృష్టిం జేయులోకైకప్ర
వరుండున్ నినుఁ గొల్వకున్నఁ గను దౌర్గత్యంబు ముక్తీశ్వరా॥

మ॥ పరమార్థం బన నెట్టిదో యెఱుఁగ కంపద్యోగసంరంభదు
స్తరగర్వంబున దీనపోషణపరత్వం బన్న నే నెల్ల కే
పరులన్ గాసిలఁ బెట్టి హింసలను జెప్పన్ రాని వేఁ జేసితిన్
దురితం బిప్డు ఫలించెఁ బ్రోవు మికఁ గొల్తున్ నిన్ను ముక్తీశ్వరా॥

మ॥ ఒకరాజన్యు ననుగ్రహంబునకె యెన్నో కష్టముల్ పొంది మా
యకు తామంత్రులయడ్డపుల్లలకు లోనై తత్ఫలం బందఁ జా
లక యున్నప్పుడు నీనుమాయా ఘనజాలంబై తగులొన్న లో
గక నీదివ్యపదంబుఁ జేరుటకు శక్యం బౌనె ముక్తీశ్వరా॥ 50

మ॥ జననీగర్భములోన నున్నతఱి నేచందంబునన్ నిన్ను నె
మ్మనమం దెంచితినో యెఱుంగ నిఁక జన్మం బెత్తి నా శైశవం
బున నెబ్భంగి దలంచి యుంటినొకొ నే మూర్ఖుండనై బాల్యముం
దున సేవింపఁగ లేదు ప్రోవఁ గదె కొల్తున్ నిన్ను ముక్తీశ్వరా॥

మ॥ నవకంబౌ నెఱజవ్వనంబు హయిఁ గొ◆న్నన్ గీర్తి కాంతావిచి
త్రవిలాసానుభవప్రదంబగు కళా◆ధన్యత్వముం గాంచుచో
భవదీయంబగు సేవలన్ మఱచితిన్ ◆ భ్రష్టుండనైతిన్ దయా
ర్ద్రవిభూతి న్నలకొల్పి ప్రోవు మిఁక నన్ ◆ ధ్యానింతు ముక్తీశ్వరా

మ॥ తమి నిల్పోపమిఁ బెండ్లియాడి యొకకాం◆తన్ గొంతకాలంబు ని
త్యము తద్యోగహదానుభోగి నయి యం◆తన్ సంతతింగాంచి యా
మమకారమ్మున నేఁ గుటుంబమును సం◆బాళింప నెన్నెన్నియో
శ్రమలం గుందుచు నిన్నుఁ గొల్వనయితిన్ ◆ రక్షింపుముక్తీశ్వరా॥

మ॥ తనువా డస్సెను నాడులున్ సడలె దం◆తంబుల్ దిగం జారె జ
వ్వనముం మాసె బలంబు దీసె జరయుం◆ బ్రాపించె మాద్యంబుపై
గొనె దౌర్బల్యము పాపభీతియు నణం◆కున్ గొల్పినన్ గ్రుంగ జే
సెను సేవింపఁగఁ జాల నందన మిఁదే ◆ చేకొమ్ము ముక్తీశ్వరా॥ 54

మ॥ ధనధాన్యాదిసమస్తసంపదల నొం◆దన్ గోర సౌందర్యభా
జన మౌరూపముఁ గోర సర్వసుఖ◆ సౌభాగ్యముం గోర నె
మ్మనమం దెప్పుడు నిన్నుఁ గాంచఁ గలశుం◆భ జ్ఞానవైరాగ్యచిం
తనమే కోరితి నాకొసంగు మిఁకఁ ద◆ద్భాగ్యంబు ముక్తీశ్వరా॥ 55

మ॥ తలిదండ్రుల్ సుతులున్ సతుల్ హితులు భృ◆త్యవ్రాతముల్ హెచ్చు
గల రంచున్ గులకంగఁ జూతునిహలో◆కంబందు మృత్యుగ్రహా [గ్రాఁ
నలకీలాహతి నొందు వేళ నొక రై◆నన్ వెంట రాఁ బోరు ని
స్తుల మాదిక్కిఁక నాకు నీవ కద కొ◆ల్తున్ నిన్ను ముక్తీశ్వరా॥

మ॥ ఇలలో నెచ్చటనో విపత్తులు గలా◆ రెబ్భంగి నాశత్రువీ
రులఁ బోకార్చెదనంచుఁ జూతు మఱియో◆రుం గారు నాయింద్రియం
బులె నాశత్రువు లయ్యె వాని నిఁక ని◆ర్మూలంబొనర్పంగ ని
శ్చలవైరాగ్యకృపాణ మిమ్ము నిను ని◆చ్చల్ గొల్తు ముక్తీశ్వరా॥

మ॥ అనుభూతం బగుతుచ్ఛభోగములపై నాసన్ విసర్జించి నే
వనమందున్ మునివృత్తి నేకతము దేవా నీపదధ్యానమున్
మనమందున్ నెలకొల్పి మోక్షపదసామ్రాజ్యంబు నొందంగ బు
ద్ధిని నా కెన్న డనుగ్రహింతువొకొ నే దీనుండ ముక్తీశ్వరా॥ 58

మ॥ కలశాబ్ధిన్ మధియింపఁ బుట్టినవిషోగ్రజ్వాల లోకంబులన్
గలఁచన్ దద్విషమున్ దయాపరత మ్రింగం బోయి యో నాజగ
ద్వలయంబుల్ నశియించు నంచు విసమంతన్ గంఠమం దాపి ప్రా
ణుల రక్షించిననిన్నుఁ గొల్తుఁ గఱకంఠుం డంచు ముక్తీశ్వరా॥ 59

మ॥ సరసం బైనపదార్థముల్ గలిగి భూషల్ వేషముల్ గల్గి సు
స్థిర మౌసంపద లుండఁ గల్గి సదసద్వేత్తల్ సుతుల్ గల్గి రూ
పరి యౌభార్యయుఁ గల్గి యేమఱచి నిన్ బ్రార్థింప నేమో దయా
పర నిన్నేమఱనట్టిజ్ఞాన మిడి ప్రోవంజూడు ముక్తీశ్వరా॥ 60

మ॥ కులగోత్రంబులు గావు దివ్యతటినీకుల్యాదులున్ గావు సు
స్థలముల్ గావు యశంబుఁ గూర్పఁ గలవిద్యల్ గావు మోక్షంబు సం
ధిలుమార్గంబులు నీవిశుద్ధభజనోద్రేకంబులోఁ గానఁ ద
త్పాలనంబున్ దయసేయు మయ్య నిను వేడ్కన్ గొల్తు ముక్తీశ్వరా

మ॥ రవియొక్కండె మయూఖజాలములఁ బర్వం జేసి లోకావృతాం
ధవినాశం బొనరించి యెల్లరకుఁ బ్రత్యక్షంబమై వెల్గఁగా
భవదీయం బగుకోటిసూర్యనిభరూపం బెచ్చటన్ డాఁగె నా
యవివేకాంధముఁ బాపి ముక్తి దయసేయన్ రాదె ముక్తీశ్వరా॥

శా॥ రేపో మాపో నశించునీతనువు పేర్మిన్ సుస్థిరం బంచు నా
శాపాశంబులఁ జిక్కి పాపి నయి దుష్కార్యంబులన్ జేసితిన్
దాపై వచ్చెఁ గృతాంతఘోరనరకద్వారంబు లుగ్రంబులై
యాపన్నార్తిహరా యటంచు నిను నే నర్థింతు ముక్తీశ్వరా॥63

మ॥ మొదటన్ వ్రాసినవ్రాఁతపై మరలఁ దు• ష్కృల్ పెట్టి వ్రాయంగ నీ
మదిలో బద్ధకమో యసత్యభయమో • మాన్పించెనే కాని నీ
పదపద్మంబులఁ బట్టి పీడనిభవ•ద్భక్తాళి రక్షించి త
య్యది పైదానికి హెచ్చొ లొచ్చొ తెలుపం•గా రాదె ముక్తీశ్వరా

శా॥ పాపంబుల్ ఫలియింపకుండు నని నే • భావించితిన్ దైవమా
ప్రాపించెన్ గద తన్మహానలఫలం • బత్యంతమై నామన
స్తాపం బే మని తెల్పుకొందు నిఁకఁ బ•శ్చాత్తాపమున్ జెందితిన్
నాపైఁ గోపము వీడి ప్రోవఁ గదవే • నాతండ్రి ముక్తీశ్వరా॥ 65

మ॥ రమణీయం బగునీజగద్వలయమే • రంగస్థలం బై ప్రపం
చము నానాటకమందు నీవు నరవే•షంబుల్ ప్రకల్పించి ని
త్యము తన్నాటకసూత్రధారి వయి మి•థ్యాచిత్రముల్ చూపుచున్
భ్రమయుదం బేర్పడ నాటలాడెదవు దే•వా లీల ముక్తీశ్వరా॥ 66

మ॥ సుక మొందో కల దంచు యోజన లొన•ర్చున్ వీరాటి గొంతెమ్మకో
రికలన్ మున్ను నిరాశఁ జెందికడునా•ర్తిం గుందు విద్వత్కళా
ధికతన్ గాంచఁ దలంచు మృత్యువన భీ•తిం జెందు హృద్భ్రాంగ మీ
విఁక నద్దానిభవత్పదాబ్జములయం•దే చేర్పు ముక్తీశ్వరా॥ 67

మ॥ తెలవారంగనె మేలుకొల్పి యెవఁడే • తీరుది వర్తింపఁగా
వలెనో ప్రాణులకట్లు తత్తగుచిత•వ్యాపారముల్ కూర్చి జీ
వులకర్మార్జిత మౌశుభాశుభము లే•ప్రొద్దున్ విలోకించి త
త్ఫలపాకం బొడఁగూర్చునిప్రభుత కే•వ్వాం డోపు ముక్తీశ్వరా॥ 68

మ॥ తను దాఁ గొప్పఁగఁ జెప్పుకొంటయును మం•తన్ వింతగాఁ దోఁచఁ గే
తనదేశంబును దన్నివాసజనులన్ • దద్దేశపున్ వస్తులన్
దనదైవంబున లేశమైనసభిమానం•బున్ మదిన్ లేనివాఁ
డు నినున్ దా నెటుకొల్చిముక్తిఁ గొనువాఁ•డో తెల్పుముక్తీశ్వరా॥

మ॥ తమగుట్టుల్ వెలిఁ బెట్టునంచు ముఖమంతం బూదితోఁ గప్పి ని
క్కము లో డాఁగక పైకిఁ బొంగు ననుశంకల్ వక్షముం దక్షహా
రముల నింపి త్వదీయభక్తులగ సంస్థప్రాప్తికై ఛాయవే
షములన్ బన్ని హితైకభాషల మనుష్యశ్రేణిఁ గన్ బ్రాపు తద్
భ్రమతుల్ భక్తులపేర్లు మాంపెదరు వింతల్గాని ముక్తీశ్వరా॥ 70

శా॥ధీరస్వాంతులు సద్వ్రతాన్వితులు ముక్తిప్రాభవాసక్తులై
ఘోరం బైనతపంబు సల్పెదమునిస్తోమంబె యత్నించి యొం
ఘోరమ్యం బగునీమహత్వకలనాధుర్యత్వముల్ గాంచఁగా
లేరే నే నెటు నిన్నుఁ జేరఁ గలకల్మిం గాంతు ముక్తీశ్వరా॥ 71

శా॥విద్యల్ గొంత గడించి తా నొకమహావిద్వాంసుఁడే యంచు స్వ
ల్పప్రజ్ఞాంగంబున నుండి తా నొకఁడె ధన్యుండంచు నామ్నాయసం
వేద్యుం గాంచియు నైన లెక్కగొన కుత్స్వాంగర్వ శాసర్వవి
ద్యావిద్యాధ్యప్రతికూలుఁ డెట్లు నిను సంభావించు ముక్తీశ్వరా॥ 72

శా॥ పాపం బెయ్యదొ పుణ్య మెయ్యదొ కళాపారీణు లారాధిచే
రూపింపం బహుధర్మశాస్త్రముల నేరో నమ్మగు ర్గాచి నా
కేపంచంగనుపట్టినట్టి విటు లింకే నమ్మి చెట్లంచు ను
ష్టోపాయంబున మోసపోతి నను ధన్యుం జేయు ముక్తీశ్వరా॥ 73

శా॥ మున్నున్ మిన్నును గాన కే నిరతదుర్మార్గప్రచారుండనై
యెన్నా ళ్లీగతిఁ దుచ్ఛసంస్మృతిమహాపేక్షల్ విసర్జింప నే
నెన్నం గానక కష్టసంతతుల నెంతే మ్రొందఁగా నేర్తు నా
యన్నా క్రన్నన నిన్నుఁ జేరఁ గలభాగ్యం బిమ్ము ముక్తీశ్వరా॥ 74

మ॥ అరిగాఢాటవనవీతిప్రహోత్రుండు డయి భూమ్యాకాశముల్ పట్టి ని
ర్భరతన్ దాళము వేయఁ గల్గి నిరతప్రద్యోతసత్కీర్తియై
ధరణీంద్రుండయి సర్వభోగములఁ జెందం జాలియు న్నిపదాం
బుజహద్వంద్వముఁ గొల్వకున్న నరకంబుం జెందు ముక్తీశ్వరా.

శా॥ స్వాతంత్ర్యంబును బాసి యొక్కరునిపజ్ఞం జేరి తన్మానస
ప్రీతిన్ గూర్పఁగ దప్పుసాక్ష్యములఁ జేర్చిన్ జెప్పుచున్ సత్యవా
గ్రీతిన్ మాని ధనంబుఁ గూర్పఁ గలవారిన్ మెచ్చుచున్ సజ్జన
వ్రాతంబున్ నిరసించువాఁడు గను దౌర్గత్యంబు ముక్తీశ్వరా॥ 76

మ॥ నిను నర్చింపక నీకథల్ వినక యెంతే నీమహత్వంబు నె
మ్మనమం దెంచక నీస్వరూపము నుతింపన్ రాక నీనామకీ
ర్తనమున్ జేయ కిహంబు నందు సుఖమొందం జూచువా రెంటకం
టెను బుట్టందినవెంటఁ జచ్చుటయు నెంతే మేలు ముక్తీశ్వరా. 79

శా॥ నానాయోనులఁ బుట్టి పుట్టి తుదకున్ జ్ఞానచ్యుతాత్ముండనై
నే నీమానవజన్మ మెత్తితిని గానీ మాయలోఁ జిక్కి శ్ర
ద్ధానైపుణ్యము భక్తిమార్గమును జెందన్ జాలకుంటిన్ భవ
ధ్యానానంద మొసంగి ప్రోవఁ గదె చెంతన్ జేర్చి ముక్తీశ్వరా॥

మ॥ ధనసంపాదన కన్యులన్ గొలిచి చేతంబందు నీర్ష్యాగ్రహం
బును సంధించి రజస్తమోగుణములన్ బూజించి దైవంబు లే
డనుభావంబున సంచరించితిని దేవా తత్ఫలం బిత్తఱిన్
గన నయ్యెన్ భవదీయపాదములఁ గాంతున్ గొల్తు ముక్తీశ్వరా॥

మ॥ అవసన్ దుర్వ్యసనానుభూతమగు దేహప్రౌఢిమం బే సదా
స్తవనీయం బని కండలన్ బెనిచి వస్త్రాదన్కితా బంది మి
త్రవితానం బొనరించు సన్నుతులఁ జెందన్ జాలితిన్ గాని మృ
త్యువువాతన్ బడనుంటి నంచెఱుఁగఁ గొల్తున్ బ్రోవుముక్తీశ్వరా॥

మ॥ ధరణీచక్రము గిఱ్ఱుమంచుఁ దనకై తాఁదిర్గుచున్ వేగ భా
స్కరునిం గొల్వఁ బ్రదక్షిణంబులను వేడ్కన్ సల్పుచున్ గాలవై
ఖరినిన్ మార్చి శుభాశుభంబుల సదా కావింపఁగాఁ గారణాం
తర మీవే యని నమ్మి కొల్చెదను జ్ఞానం బిమ్ము ముక్తీశ్వరా॥

మ॥ రవి యొక్కండె సమస్తలోకములఁ బర్వం జేయుచున్ వెల్గులన్
వివిధాదర్శములన్నిటన్ బ్రతిఫలాప్తిం గాంచుచున్నట్లు మా
ధవ నీ వొక్కఁడవే జనాళిహృదయాదర్శమ్ములన్ నిల్చుచి
త్రవిధానంబును నాకుఁ దెల్పు మిఁక నిం బ్రార్థింతు ముక్తీశ్వరా॥

మ॥ తనగర్భంబున నుండి తంతువుల పింతం గొల్పఁ గల్పించి యం
త నిశాంతంబొక దానిఁ గూర్చి యటఁ గోనాభ్యుండి యాపైని మున్
తను నిర్మించినదాని లూత మెటు మోదం బొప్ప భక్షించి లోఁ
గొనునో తద్విధ మీవు లోకములఁ బెక్కుల్ గూర్చి ప్రేమించి నా
శన మొందించెద వట్టి నీమహిమ లెంచన్ లేము ముక్తీశ్వరా॥83

మ॥ తొలిజన్మంబున నే నొనర్చిన యఘస్తోమంబె యీజన్మమం
దలఘుజ్ఞానవిహీనుఁ జేసె నను దేవా నేఁ బునర్జన్మబా
ధల నింకెట్లు భరింపఁ జాలుదును సత్యజ్ఞానమున్ గూర్చుమా
నళినీకైరవిణీసఖాగ్నినయనా నాతండ్రి ముక్తీశ్వరా॥ 84

మ॥ మలినంబై మలమూత్రపూరితమునై మాంసాస్థియుగ్మంబునై
తలఁపన్ రానియసహ్యమై బహుళసంతాపంబునన్ గొల్పు కాం
తలమేనుల్ దిలకించి సంతసి మనోజ్ఞత్వంబు కల్పింత్రు ప్రా
జ్ఞులె తన్మోసము నందకుండునటు నన్నుం బ్రోవు ముక్తీశ్వరా॥

మ॥ మును జన్మంబుల నెత్తినప్పుడు భవత్పుణ్యస్వరూపంబు గో
ల్వనిపాపంబున నాకుఁ గష్టములు సంప్రాప్తించె నీజన్మమం
దునఁ గానన్ భవదీయనామమును జేసోపిద్ధఁ గొల్తున్ బున
ర్జననం బీయకు మయ్య భక్తజనరక్షోదక్ష ముక్తీశ్వరా॥ 86

శా॥ కన్నుల్ గల్గినభాగ్యకారణమున న్నన్పించు నీచిన్నెలున్
విన్నాణంబులు నాదిగాఁ గలుగు నీవిశ్వంబు శశ్వద్గతిన్
గన్నుల్ మూసుకయున్న సర్వమును బూర్ణంబై నబిందాకృతిన్
గొన్నట్లుండును నీవిచిత్రమును నాకుం దెల్పు ముక్తీశ్వరా॥ 87

మ॥ అనుభూతం బగు శైశవం బగుగు బాల్యం బేగు నాపైన యౌ
వనసామ్రాజ్యము బీటువోవ్వఁ బిదపన్ వర్ధిల్లుకౌమారముల్
జను వృద్ధత్వము వచ్చు మిత్తివలె నీజన్మంబు చాల్ చాల్ పున
ర్జననం బేటికి నాకు నిత్యసుఖముల్ సంధింపు ముక్తీశ్వరా॥ 88

శా॥ భూమీచక్రము స్యందనంబుగ నభంబు న్నీకపర్దంబుగా
స్వామీ దిక్కులు కట్టుపుట్టములుగా వర్ధిల్లు నీ వున్నతా
వేమూలం గల దంచు నెంతు నిక నా కీభావముం దెల్పుచున్
బ్రేమం జూపుము నీకు మ్రొక్కెద భవానీనాథ ముక్తీశ్వరా. 89

మ॥ కలలం దోఁచెడుభోగభాగ్యములపైఁ గాంక్షన్ విసర్జించు మన
ట్లిలలో నస్థిరసంపదుత్కరముపై నేహ్యంబు సంధించుజ్ఞా
నలతాబీజము నాటు మయ్య సుమనోజ్ఞం బైనహృత్క్షేత్రమం
దలుకన్ వీడి మదీయపాపములఁ బాయం జేసి ముక్తీశ్వరా॥ 90

శా॥ ఆద్యంతంబులు లేక భాసిలుచు సన్మాత్రస్వరూపుండవై
చిద్యాగం బొనరించువారలకు స్వస్తిన్ గొల్పుచున్ మోక్షసం
పద్యోగంబు లభింపఁ జేయఁ గలసామర్థ్యంబునన్ గ్రాలుసే
యుద్యన్మూర్తిని నాకుఁ జూపి నను ధన్యుం జేయు ముక్తీశ్వరా॥

శా॥ నిత్యానిత్యపదార్థభావనకు శాసీర్ణ్ద్రతన్ గాంచి నీ
సత్యాకారమె నిత్యవస్తు వని విశ్వం బెల్ల మిథ్యాకరా
గత్యం బొందిన దంచు నైహికసుఖవ్రాతంబు వర్జించునా
న్నత్యజ్ఞానము నా కొసంగు మిఁకఁ బంతఁ జేల ముక్తీశ్వరా॥ 92

మ॥ జననం బందినదాది దుష్కృతము లశ్రాంతంబు గావింపుచున్
దినముల్ బుచ్చుచునుంటి నింతదనుకన్ దేవా భవద్దివ్యమూ
ర్తిని నే నెవ్విధిఁ గాంచనేర్తు నఘకార్తిం గుందఁగాఁ జాల నిం
క ననుం బ్రోవఁగ రమ్ము భక్తజనరక్షాలోల ముక్తీశ్వరా॥ 93

శ్రీ సానందోపాఖ్యానము.

(హరికథ)

ఇది

గుంటూరు మండలమునందలి సంతమాగులూరు
గ్రామవాస్తవ్యుండును, సుకవిజన మిత్రుండును నగు
పొత్తూరి రాఘవయ్య కవిచే
విరచింపబడి

సంతమాగులూరు గ్రామనిలయుండును వైశ్యకుల
తిలకుండును, భగవద్భక్తుండును నగు
గుఱ్ఱం సుబ్బరామయ్య శ్రేష్ఠి
ద్రవ్యసహాయముచే

బెజవాడ వాణీముద్రాక్షరశాలయందు
వి. కే. స్వామిచే
ముద్రింపబడియె.

 1916. [వెల 2 అణాలు.

మంజరి ద్విపద.

శ్రీరమ్యసౌధర జెలగినసంత । మాగులూరనెడి గ్రామంబున గల్గు । వైశ్యకులంబున వన్నియగన్న । నాభిళ్ళగోత్రంబు నందుద్భవించి । వరలు గుజ్జమువంశ వర్ధనుండైన । సుబ్బిశెట్ట్యాఖ్యుడా సుజనవిధేయు । డాదెమాంబికయందు నం బుత్రులను । నలువుర పెదిశెట్టి నరశింహాలు, గురవ । యాభిఖ్యు, వెంకటప్పయ్య సద్ఘనుని । నందు నృసింహుని కాత్మజుండగుచు । దగిపెద్దిశెట్టికి దత్తపుత్రుండు । నైమించుసుబ్బరామాఖ్య సజ్జనుడు । ప్రీతినన్నొకనాడు పిలుపించి "సుకవి! । చదువుడిత్వత్కృత సానందచరిత" । మనుచు నన్నడుగ నే నానందమంది । వినుపింప దావిని వేడుకజెంది । ముద్రణగావింప బూని యద్దాని । సార్థకపరచెనా స్వార్థపరుండు । నామహామహునకు కష్టైశ్వర్యములను । గలిగించు నిరతంబు గరళికంఠుండు । ఈకృతి వెలయుత మిలచంద్ర సూర్య । తారకముగను నిర్ధారుణియందు॥

శ్రీ రామాయనమః.

శ్రీ సానందోపాఖ్యానము.

(హరికథ.)

ఇష్టదేవతా స్తుతి.

క॥ శ్రీరాముని సుందరునకై । కోరికఁబారంగ నర్థి కుప్పించిన యా
ధీరుని నాజని తనయుని । వారక సేవింతు హృదయ వారిజమందున్॥

క॥ గణనాయకు సురభూషిత । ఫణినాయకు భక్తలోక ఫలదాయకునే
గణుతించి మ్రొక్కి వేడెద । విమలసత్కృతిని ధరణిని వెలయించుటకై॥

కీర్తన. శంకరాభరణం — ఆట.

నమామి శ్రీగణనాయకా నిత్య । మేము గొల్చెదబాయకా ।
అమేయముగు దయనాదరించి నన్ను మేటి సుమతినిఁ జూచి బ్రోవర॥ న
మామి॥ ౧

పరాకు సేయక బ్రోవరా నీ స్వ । రూప దర్శన మీవరా ।
వరాలడుగ లేదురా । మురారిను నిరాకరించక గురూ స్తుతీవర॥ న॥ ౨

బలారిముఖసుర పూజితా । మాంగలగౌరీపుత్ర పరిపాలితా । వి
లాసముగ గృతినిలోపముంచక । బలాయసంగను చెలంగి జేయర॥ న॥ ౩

క॥ వాణి స్వాంతతనుత గీ । ర్వాణి స్మృత మధురవాణి పద్మజురాణీ ।
వీణాపుస్తకరంజిత । పాణీ ఘనసిలవేణి ప్రస్తుతి సేతున్॥

కీర్తన ఖమాచి — రూపకము.

శ్రీభారతి నిజసతి సన్నుతి సుగుణావలి శ్రితజనవసతీ । వైభవో
న్నతీ నీవాడభారతీ మునిగుణనుత॥ శ్రీ॥

వాణీ యలివేణీ విధిరాణీ ఘన । వీణా మృదువాణి దయన్ బూ
ను మమున్ నుతగీర్వాణీ సన్నుతి॥ శ్రీ॥

భూరీ కిల్బిషపరిహారీ పొత్తూరిరాఘవా! సూరివరాకృత సత్కృతిభూరి దయన్గావుమరిన్॥ శ్రీ॥

కవి స్తుతి.

క॥ నన్నయ తిక్కన మొదలగు। మున్నిటి కవివరులకెల్ల మ్రొక్కులిడి సదా। సన్నుతి జేసెద నిప్పటి। పున్నెపుకతగూరుపరుల పొలుపుగ మదిలోన్॥

క॥ సుకవులు తప్పుల నెంచరు। కుకవుల కిది నైజబుద్ధి కోరికలలరన్ ప్రకటముగ బొమ్మలాడగ। నకటాహాస్యంపు ప్రతిమలవనిన్ లేవే॥

క॥ లక్షణ శాస్త్రంబులనే। వీక్షింపగ లేదు నా కవిత్వమునందున్ లాక్షణికులు దయయుంచి స। లక్షణవంతముగ జేసి లక్షింపదగున్॥

వ॥ అని యిష్టదేవతా వందనంబును సకల సుకవి జన స్తోత్రంబును కుకవిజన తిరస్కృతియునుం గావించి శ్రీమద్ధనుమద్వర ప్రసాద లబ్ధప్రవర్ధనీయంబగు మద్వంశంబభివర్ణించెద.

సీ॥ వసుధ పొత్తూరిసద్వంశాబ్ధి సోముడౌ వీరయ్యనామక విబుధవరుడు పరిణయంబందెను పద్మాక్షులిరువుర శ్రీసోమనాథుతనూజ పెద్దభార్య జాలమ్మ యనియెడు చానయందునగాంచె పుత్రునొక్కని రామబుధవరేణ్యు। నలచిన్నభార్య మహాలక్ష్మియందున సుతులనిరువురఁ గనె సుగుణధనుల। యందు జ్యేష్ఠుడు కోటయాభిధానుడు వాని కనుజుండు పున్నయ యానఘమూర్తి। కోటయాభిఖ్యుండు కూరిమి వెలయంగ పిచ్చమాంబను తాను పెండ్లియాడె। యామిథునంబున కవనిజన్మించిరి పుత్రులిద్దరు మహాబుద్ధిమంతు। లనఘుండు పెద్దవా రడయంగ వీరయ్య వానితమ్ముడు రాఘవాభిధుండ। నాంజనేయు నికరుణనే నాత్మనమ్మి। నెమ్మిసోమసుతసానందు నికథ నేను। హరికథగ జేయబూనితి నార్యులార। చిత్తగింపుడు సత్కథ చెప్పు లు దనియ॥

వ॥ ఆర్యవర్యులారా నేను శ్రీమద్రామచంద్రచరణారవిందగళదమందమధురమకరందబిందుబృందపానపరవశమిళిందాయమానమానసుండగు పవమాననందను దయారసేక్షణంబునకు పాత్రీభూతుండనై యొ

నర్పించూనిన సానందోపాఖ్యానంబను హరికథకు కథా క్రమం బెట్టిదనిన.

—* కథా ప్రారంభము. *—

తోహా॥ శంకర సాధువ శంకర భవనా శంకర కుండలిభూషా
సంకటహాత మీనాంకవిజిత శివశంకర నతజనపోషా
మారుతి మారుతి మారుతి యనిమది మానక యెప్పుడు యనుడీ॥
చారుతరంబగు సానందునికథ చయ్యన దెల్పెద వినుడీ
పాపములెల్లను బాపగదోలెడి బదరికాశ్రమమునందు •
నేపట్లను వసియించుచు నుండును నిజసతితో హితవుండూ॥ శంకర॥
భూమిలోన తా పూర్ణవిష్ణుడను భూమీసురవర్యుండూ
హేమకశ్యపి సామ్యుడటంచన మెంచగ గాపురముండూ॥ శంకర॥
వెలయగ యూతనికులసతి గుణములు వేన్కటల రాజిల్లగనూ
పలుజిహ్వలుగల శేషునికైనను చెప్పనువశము నేరనియుంచగనూ॥ శంకర॥

వ॥ మఱియు నా నారీశిరోమణి గుణంబు లభివర్ణింప శేషాహికైనను తరంబుగాదు. అట్టి దీఱుకల కొరికింగూడి పూర్ణవిష్ణుం డత్యంత కుతూహలాయత్తచిత్తుండై సానందనామకంబగు బదరికాశ్రమము నం దెద్దకాలంబు వానప్రస్థాశ్రమంబు జరుపుచుండె నంత నొక్కనా డతని కులసతియగు భద్రదంతి నాయకుని పరసరసీరుహద్వంద్వం బునకు నమస్కరించి నిటలతటఘటిత ముకుళితకరకమలయై యి ట్లనియె.

తో॥ జీవితేశ విను జనములకెల్లను జీవనమును దలపంగా
భావంబలరగ పుత్రులెకాదా పండితను తరమాదంగా॥ శంకర॥

దర్బా—కళ్యాణి—రూపకం.

నాథా ధరగల । నరులకుజీవనము । నాదాతనయులు కరుణనను బ్రోవుమో॥ నాథా॥

తనయులు లేనిసిరి తలపగ నవనమున । ఘనమృగతృష్ణ గతియే గదరా॥నా॥

పుడమీాసురవర కొడుకులు లేనిసిరి। నడవినిగాయువెన్నె లగు
గదయెంచగ॥నా॥

స్థిరముగ రాఘవ వరకవి నేలెడి। పరమేశుండిదె పాలన చేయడె॥నా॥

వ॥ అదియుగాక కొందరు పెద్దలు.

క॥ ముందుగ ప్రొద్దున లేచియు। నాదనులంగాంచనట్టి నాతిన్ జూడన్
బొందును పాపంబనియెద। రిందున కేనుంకు జీవితేశ్వర చెప్పుమా॥

వ॥ అనియిట్లువగచి బాష్పజలకణ పూరిత నేత్రయై కన్నీరుమున్నీరై
చన్గొండలమధ్యంబుగ పానసాథుని పాదారవిందంబులన్ ప్రాలిలే
వకయున్న యన్నారీరత్నముంగాంచి పూర్ణవిత్తుం డత్యంతదుఃఖా
క్రాంతచిత్తుండై కాంతామణిన్ లేవనెత్తి.

దరువు—ఆట.

సారాసాక్షిరో నూానూనూానిని। నగవగతగనిక॥సా రా॥

కారూణసారా నా మెశివు। జేరితుతించు నుదిని॥సా రా॥

అను హేశునీ నుభిరుతింపగా। కాను తార్థచయముమూ। కామినీ
మనకా సామీాయుద ను। ప్రేమూనీర్చునుగదనె॥ సారా॥

కరుణరాఘవా వరకవీశుని దురితములబాపి బ్రోవుమా। సారా
మేశూనీ జేరినుదిని మీానీసద్భ క్తి వేడూ॥సారా॥

తోహరి॥ తరుణీమణిసంతతికై వగచిన తప్పనవిధకృతమంతా॥ శంకర॥
కరుణాయతచిత్తుండను యులకర కంను మనుపునచింతా॥ శంకర॥
తరళాక్షిరో యూపర మేశుడు దాత సార్వభౌముండూ
కరుణతోడసురవరునికిచ్చెగద ఘనభోగంబులతండూ॥శంకర॥
యిప్పుడు నేనాయిభచర్మాంబరు నెంతయు మదిగీలించి
తప్పక నేతపమాచరించి యూా దాతనుమదిమెప్పించి॥ శంకర॥
వలసినకొమరునికొనివచ్చెదనో వనితామణివగవకుమూ
యలశంకరు ధ్యానించుచు నిప్పుడు యతివాయిటగదలకుమూ॥శం॥

వ॥ అనియిట్లు కులసతిశోకంబలికి యబ్భూసురవరుండు చిటుకరాతు
వైరికడకేగ నుద్యుక్తుండై తనమనంబున శివు నిట్లని ధ్యానించె॥

దరువు—ఆట.

గిరిజానాథా నిరతమువేడెద । కరుణ దానను గావుము ప్రమొక్కెద॥ గిరిజా॥

పరమదయాకర మరువకనీపద । సరసిజములనే చాలనుతించెద॥

ధరణినిరాఘవ వరకవినేలిన । పరమేశానిను ప్రార్థనజేసెద॥గిరి॥

వ॥ అనియిట్లు ధ్యానించుచు నబ్భానురవరుం డొక్కయాశ్రమంబు గల్పించుకొని భక్తపరాధీనుండగు శంకరుని హృదయంబునని ల్పుకొని॥

తోహర॥ తపముసేయుటకు యత్నకృతుడై తపసివేషమునుబొందీ
జపమొనరింపగ మదిలోనప్పుడు చాలకౌతుకముజెందీ॥ శంకర॥
ఆశాపాశము లంటగోసి పరమేశువేడ్కమదినుంచీ
వాసిగపంచేంద్రియములనప్పుడు వరుసతో డబంధించీ॥ శంక॥
అక్షులమూసుక కుక్షినజానుడము పెకిణాజేయుచునపుడూ
దక్షిశిక్షుపాలాక్షునినప్పుడు కుక్షినిసిలుపుక యతడూ॥శంకర॥
రెంటినడుమనూ జంటబాయకను యూటియుంటకుండెడువానీ
దంటయైనముక్కంటిని దలచుచు తపమొనరించెనుపూనీ- శంకర॥

వ॥ ఇట్లు ప్రమథనాథుండగు పరమేశ్వరుని మదినిల్పి ఘోరంబగు తపంబుజేయుచుండ నాతపోగ్ని జ్వాలలుహెచ్చి భూనభోంతరాళంబు భోరుకలుగింజేయుచుండ కరుణాయత్తచిత్తుండును సకలభక్తలోక వశంకరుండనగు శంకరుండు ప్రసన్నుండై.

క॥ అనలాక్షుండా భూసురునినగని తేలవ పల్కెరుణించితిని
న్ననిలేవనెత్తియా తడు। కనగని పరమేశుపాద కంజంబులకున్॥

క॥ వినయంబున ప్రణతుండై తనకరములుమోడ్చినిలిచి తానాశివునిన్
గనుగొని భక్తియుతుండై । మునికొని స్తోత్రంబుచేసె మోదము తోడన్॥

క॥ కరకంఠశంభుశంకర । గిరిజాచేతో విహార క్లేశవిదూరా
పరమేశమేరుధీరా । సురనాయక సేవ్యచరణసురరిపుహరణా

దర్వు—ఆనందభైరవి ఆట.

శంకరా భవనా శంకరా - భక్తవశంకర॥శంకరా॥

గజచర్మచేలా - భీకరశత్రుఘాల - శ్రీకరగుణజాల - సాకర నన్నులీల॥ శంకరా॥

చారుహార మాగు లూరివిహారపా - త్సూరిరాఘవపోషా - భూరికుండలిభూష॥ శంకరా॥

ఉ॥ ఓయిమహానుభావ కనుమోయి దయారస వీక్షణంబుచే
నోయిపురారి దాసజనులూర్జితభక్తినిరంతరంబుని
న్నాయకసేవసేసిన శుభంబులనిత్తువటంచు నమ్మి స్వ
శ్రేయసమిచ్ఛయుంచి నినుజేరి భజించితి వాంఛదీర్పవే॥

వ॥ అనియిట్లమ్మహానుభావుని న్గొనియాడి నందయాళుండై ప్రమధ నాధుండిట్లనియె॥

తోహర॥ యేమిగావలయునడుగు మన్నియును యిప్పుడె వేగమెరమ్మ
కామితార్థములనిచ్చెదనీకును గట్టిగ మదిలోనమ్ము॥ శంకరా॥
అనివిని భూసురుడా దేవునితో నప్పుడిట్లనచియుంచెఁ
వినుమోశంకర నీవెరుంగనిది వేరున్నదె యోచించఁ॥ శంకర॥

సీ॥ సీతాద్రితనయ సచ్ఛోవిహారాయ మారహరాయ నమశ్శివాయ
భూతిధరాయసుపోషితభక్తాయ మారహరాయనమశ్శివాయ
బాలచంద్రధరాయపాకారివినుతాయ మారహరాయనమశ్శివాయ
సురమునిసేవ్యాయశోభితాంగశివాయ మారహరాయనమశ్శివాయ
నీవెరుంగనిదదిరెద్దినీలకంఠ త్రిపురవిధ్వంసనుతునికై తపముచేయు
చున్న వాడను సత్సుతుడొకడుచాలు-పలువురేటికితారలపగిదినిశిని॥

వ॥ ఇవ్విధంబున సభ్భూసురవరుండుబల్కిన కాళికానాధుండిట్లనియె॥

తోహర॥ నాకుసముండగు నందనునిచ్చితి నామాటలు మదినమ్మి
ప్రాకటముగ నీభూతిపండు నీభార్యకు వేగమొయిమ్మి॥ శంకర॥

గీ॥ అనుచువరమొసంగి యంబికానాధుండు। ప్రమధగణముతోడ ప్రమదమొనగ। చనియెరజితగిరికి మునిసంఘములుగొల్వ। వృషభతురగమెక్కి వేడ్కబొదలీ॥

వ॥ ఇవ్విధంబున నమ్మహాదేవుం డంతర్ధానంబొందినపిమ్మట నాభూసు
రవరుండు తనయాశ్రమంబునకే తెంచి యావగమీశ్వరు నాజ్ఞానుసా
రంబుగా మాతండిచ్చిన విభూతిపండును భార్యకొసంగిన నామెయు
భక్తిచే దానిజలంబున సమ్మిళితంబుజేసి త్రావెనంత

దర్బా—ఖరహరప్రియ—అట

భవభవనాశ యీశ । పార్వతీనాథానిను । స్తవమొనరించెద
గావరకుణను ॥ శాలిశగాంకమౌళీ పాలనసేయుమహీ । వాలువుని
రతము దలచెదనిన్నె మది॥ భవ॥

భోగిభూషణాభక్త పోషణపురహర । యోగిహృన్నిలయ మహాత్ము
రిగాఘూవపోషా॥ భవ॥

వ॥ ఇవ్విధంబున పరమాత్మునిఁ దలఁచుచుండు భద్రదంతి యీశ్వరధ్యా
నసంగానుసానచిత్తమైయున్నతఱి

కం॥ వనజాక్షికి నెలతప్పిన । ఘనవృత్తాంతంబు గూరిమె తనకు వెసన్ ।
వినుపింప సంతసించెను । మనమునఁ గన్యాంబువాల్చె మానినిప్రీతిన్॥

కం॥ నిరుపేద నరుఁడుబలె నను । సరిజంగోచంకునవృపు చాలగనెవలన్
తిరముగ బడలికఁ గోచెను । గురుకుచమానసములు దెకొనుగు
నలువున్॥

శా॥ నవగసములపై నాశదప్పె యా - నాతికిని మాసుంబులనించేన్ ।
ప్రవిమలమైన విభూతిదిరుటచై - పంకికిక్రిమాసుముంజేన్ ॥శంక॥
నవమాసంబులు సంపూర్తిగ యా - నాతికి శుభముగనిండా।
ప్రవిమలముగా గ్రహపంచకమును భవ్య తెరుచ్చలనుండా॥శంక॥
మును దేవకి శ్రీకృష్ణమూర్తిని - మోదంబున గనినటులా।
వనజదళేక్షణ భద్రదంతిగనె - వాసుదేవుసములీలా ॥శంక॥

వ॥ ఇట్లు శుభముహూర్తంబున సుజనులెల్ల రానందంబు నొందుచుండ భద్రదంతి సుతునింగనినవార్త పూర్ణవిత్తుండువిని సంతోషవార్ధినోలలాడి శక్తికొలది భూసురవర్యులకు గోభూహిరణ్యాది దానంబులనొసంగి దశదివసంబులుం గడచినవెనుక సర్వజనానందుండగుంగావున సానందుండను నామంబిడి సంతసంబుననుండె నాశిశువును దినదిన ప్రవర్ధమానుండై పెరుగుచున్నంత

తో॥ ఇట్టులుండు తనపట్టినిజూచుచు - యెంతోసంతసమందీ।
గట్టిగ నుపనయనంబుజేసెతా - ఘనగురుత్వమును జెందీ॥ శంక॥
చదువవేసినను సానందుండా - చదువుల మర్మములెల్లన్।
పదపడజదివియు పంచాక్షరినను - భవముజెందె గురువల్లన్॥శంక॥
పరమేశుని ధ్యానించుచు - నాతడు భక్తకోటితోగూడి।
నిరతముయాకర కంతుచరితములు - నిశ్చలముగ వినువేడీ॥ శంక॥

వ॥ యివ్విధంబున నాసానందమౌని రెండవ చంద్రశేఖరుండునుంబోలె షోడశకళాపరిపూర్ణ సుధాకరుచందంబున వండకమండలకాషాయ శాటీపరీధానయుక్తుండై విభూతిరుద్రాక్షమాలికా లంకృతదివ్య సుందర విగ్రహుండునై సనాతనయోగీంద్రుని తెరంగున విహరించుచుండె నొక్కనాడు

తో॥ ప్రాతఃకాలంబందున లేచియు - పరగజపంబొనరించీ।
ఖ్యాతిగనామృగ చర్మాంబరుమది - కలుషముదీర నుతించీ॥ శంక॥
మౌనిబృందములు నున్నయెడకు - తామహిమమీరఁగ గంగో
గనుగొనివారలు సానందుని మదిగౌరవమున - జూడగా॥ శం॥

వ॥ ఇట్లు వితర్కించిరి.

బేహాగ్ — ఏకతాళం.

ఎవరీబుషీంద్రుడు భవుసామసాంద్రుడు। భవుడానిచూడగ ఫాల నేత్రములేదు॥ ఎవ॥

వై కుంఠుడోయన వరచక్రమును లేదు । అకళంకుడగు యల సకలేశుభక్తుడు॥ ఎవ॥

ధర రాఘవాదాను దయనేలెడీశు । నిరతము వేడెడి వరరుషి చంద్రుడే॥ ఎవ॥

లో॥ సానందుండని మదిలోనెంచుచు । చయ్యనమునివరులిచ్చట ।
మానుగనలరుచు నెదురుగజని । సన్మానమునను దోడ్తెచ్చి ॥శంక॥
ఉచితాసనమున నుండజేసినను । యొనరగమానులగాంచి ।
శుచివదనుండై పలికెనిట్లనుచు । సుగుచిగ మోదముమించి॥ శంక॥
మునివరులారా యేకోసత్కథ । మోదము సంధిలనాకు ।
వినగాదెల్పుడు వినియొనరించెద । వేడ్కవందనము మీకు॥ శంక॥
అనననఘుడు ధర్మప్రసంగుండను । నాసానందుని గూర్చి॥
వినుమా తెల్పెద పుణ్యాపాపములు విశదంబుగ సమకూర్చి॥ శంకర॥

ద్విపద—కీరవాణీ—అటతాళం.

వినవయ్యసానంద విశదంబుగాను । ఘనదోషకరమైన కలియుగంబునను । దానధర్మంబుల తప్పకనెపుడు । మానుగాక్రతువులు మరి జపంబులును । ఘనముగజేసిన కపుధర్మపరులు । యనయంబుసుతహితుల్ తనుగొల్చుచుండ । నందరితోకుత నానంద మొంద । పొందైనమాటలు పొసగంగనాడి । యాయూస మొక్కింతయైనను లేక । మాయగాప్రాణముల్ మరివిడనాడి । సుకుమారతనువుల జొచ్చి వేగమున । నకలంకమతులయి నాశమనభటులు। సకలోపచారముల్ సల్పుచునుండ - ప్రకటసౌఖ్యములొంది పరగజనుచుండ॥

సీ॥ మహనీయ నవరత్నమయసౌధసంతతుల్ భాసురస్ఫటిక సోపానములును - గురుతర వైడూర్యకుడ్యసంచయమును వలపులొల్కెడి పుష్ప వాటికలను - నానాఖగధ్వని నవ్యమాళాలకులు శుకపికారావ భాసురవనములు - చందనాగరు ధూప మందారదామముల్

తతచిత్రవస్త్రవితానములున - స్వర్ణయుత రత్నభూషణచయము
లరయ - మెత్తనౌదూది పరుపులు మిగులగలిగి - సకలశృంగార
కలితప్రశస్తమగుచు - సరసమై యొప్పు పుణ్యాత్ములరుగు తెరవు॥

వ॥ మరియు నప్పుణ్యపురుషు లత్యంతవైభవంబునం బోవుమార్గంబు
నందు శమనదూతలచ్చరమచ్చికంటుల కాలవట్టములొసంగి చండ
కిరణుదోర్దండతాడనంబులు సోకకుండ నీడ పట్టుడని పలికించుచువారును
కొన్నరకన్నియల సురటీలబట్టునిచ్చి ఇప్పురుషులకప్పుడప్పుడు వీవుండ
నువారును యచ్చర చేడెలనాడుడనిముచ్చటించువారునుచందనాది
లేపనంబు లీపుణ్యులకలందుడనువారు నై పుణ్యాత్ముల మనంబుల
సంతోషమగున్నలం జేసి యమద్వారంబు జేర్చి శమనునింగని దండప్ర
ణామంబులాచరించి భూమియందుగల పుణ్యులను తమయాజ్ఞచే
దెచ్చినామని దెల్పిన యముండా సంతోషభరితస్వాంతుం

తోహర॥ కింకరవర్యులుగోలువనప్పుడే పొంకముగాతాగదలీ
శంకదీర్చుటకు చిత్రగుప్తున చయ్యనరమ్మనబొదలీ॥ శంకర॥
భూగిసైభవముతో ఉంతె నాతను పుణ్యులనిసు కెతెంచి
ధీరతతో నాపుణ్యపురుషులను తేజముసనిగగాంచీ॥ శం॥
కరణంబగునాచిత్రగుప్తుని గనుగొని వీరలుభువినీ
సరగున నొనరించిన పుణ్యంబులు చయ్యనదెల్పుము చెపిని॥ శంక॥

వ॥ అనిన చిత్రగుప్తుండిట్లనియె.

ఖరహరప్రియ—ఆదితాళము.

వేరువేరుగను - వీరలపుణ్యము చేరిదెల్పెద నేను చిత్తగింపుము దేవ॥ వే॥

యీఘనుడిశునకు యెంతోచిత్రముగ - మాఘమాసపూజ
మరిమరి జేసెగా॥ వే॥

యీ మహామహుడే కీర్తి మెచ్చంగ ౧ ఘనకు - భూమిలో గుల్లుగట్టి పొందెదయాంతకును॥ వే॥

సతతము హరినిమది నుతుగీతడొంసరించు పతితపావనుడీత డటులితభక్తుడు॥ వేరు॥

శో॥ మాగ॥ ధిగతోల శాంత సపుణ్యుండా దేవదేవపూజకుడూ
చాగుతోగంబుక పుష్పవనంబుల చాలగ వేసెను వీడూ॥ శం॥
శివభక్తులు వీరెందగుపిన మా శివపూజాపరులయ్యా
భువిలో వీరలు నర్మ్యతిమాలాడని పుణ్యాత్ములువినరయ్యా॥ శంకర॥
నరవిని కన్యాదానము జేసిన నరసులు వీరలుఘనులూ
చెరువులుబావులు కుంటలొనర్చిన కరుణామతులీజనులూ॥ శంకర॥

వ॥ అని వినయంబున నప్పుణ్యాత్ములచరిత్రంబు మనవి జేసినవిని దినకరతన యుండా సానంబునం బొంగి వచ్చి యిచ్చవచ్చినట్లమరావతి కేగుండని సంతోషంబున పుష్పకారూఢులై చనిరంత కింకరులు పుణ్యపురుషులస్వర్గపురికనుప నాదినాంతరంబ పాపాత్ములగొనివచ్చు చందంబెట్లనిన॥

సీ॥ ఒసరంగి భూమిలో ఘనముగా మనుజులు ఘోరపాపంబులుకోరిచేసి
కడపట ప్రాణాంతకాలంబునందున శ్లేష్మరోగంబుల జీర్ణులగుచు
తనువులు దెలియక నతదీనదశను ఆ కోలాహలంబుగ కాలభటులు
చటులభీకర ఖడ్గచక్ర సంచయముల పటుతరోద్భటకోప భావులగుచు
ముట్టి ప్రాణంబులను పాశములను గట్టి। నూతనా దేహముల జేర్చి
యరసి పేర్చి గొలుసులనుబట్టి కుక్కలగొంచపోవు పోల్కి ఖలులను
వెసగొంచబోవుచుండ్రు॥

శో॥ నార॥ యమపురి కేగెడుమార్గమునందున నతిభయముగ జూపట్టీ
యమరగ ఘోరపిశాచసంఘములు నలరుచుండుచలపట్టీ॥ శంకర॥

కలికురాళ్లును కడుభీకరమగు ఖరమృగసంచయముండూ
తిరముగ గురియును నిప్పులవానలు తేజము మెరయగ మెండూ॥ శం॥
పిడుగులు నలుగడ ఫెళఫెళమనుచును బెడిదముగా బడుసెగనూ
గడగడనాడలు వడంకగ వారలు పుడమిబడుదురతివగనూ॥ శం॥

వ॥ ఇట్లతి ఘోరరంబగు మార్గంబునందు శమను కింకరులు పాపులనుబట్టి
కట్టి కొట్టికొని యమపట్టణంబునకుంజనుతరి నారకులు ధృతిగలిగి॥

హిందుస్తాని జోడి—ఆట.

ఒక్క నాగ్నైనను ముక్కంటి మనమున । చక్కగదలచము
అక్కటమనము॥ఒ॥

అక్కమలాత్మున కొక్కప్పుడైనాను । మ్రొక్కమైతిమింక
దిక్కెవరుమనకు॥వా॥

చేరామొకప్పుడూ శివభక్తిపరులను దూరుచుండుము భక్త
ధరూలనెల్ల॥ వా॥

జూదంబులాడితిమి మోదంబుతోనపుడు ఖేదమొందగ జేసె వేధ
మననిటులు॥

తో॥ అని యాతీరున దుఃఖములొందెడి యాపాపాత్ముల గాంచీ
ఘనమగు కోపముతో మంత నప్పుడు కాలునిదూతలు మించీ॥ శంక॥
పండ్లునూరుకుచును పాపులనందరి ముండ్లపైని నీడ్చుచునూ
కండ్లలోన బల్లెంబుల గ్రుచ్చుచు కడగండ్లను ముంచుచునూ॥ శంక॥

క॥ ఈరీతి ఖలులనందర । ఘోరముగా శమనభటులు కోరికలలరన్
మీరినకోపముతో దుత । చేరిచిరలతరణిపుత్రు చేరువకు వెసన్

గీ॥ ఇవ్విధంబున గొంపోయి యినజుకడకు । భటులు ముందుగ నేతెంచి ప్రణుతి జేసి । భూప మీయాజ్ఞ నొప్పన భూమిలోని । పాపులను దెచ్చినారమో పరమపుణ్యా।

వ॥ అని యిట్లు భటులు తెల్పినవినిశమనుండు కోపోద్దీపితమానసుండై.

తో॥ కడువడితోడుత నార్భటించుచును కన్నుల నిప్పులురాలగ
బెడిదముగా కనుబొమలువేగమే ముడిగొల్పుచు తాలీలగ॥ శంకర॥
దున్న నెక్కి తద్గళఘంటా ధ్వని మిన్నున నెంతయు మ్రోగగ
కన్నులనిప్పులు జలజల రాలగ ఖలులందరగని వేగగ॥ శంకర॥
కరణములగు నాచిత్రగుప్తులను కడువడితోడుకొని
తిరమైయొప్పెడిగూగులూరిపురి మగుదాత్మజు మదిదలచుకొని॥ శం॥

వ॥ యీ ప్రకారంబుగా యమధర్మరాజు కోపంబు దీపింప పాపులకడకేగి చిత్రగుప్తుంగాంచి వీరలు భూలోకంబున నేమేమి పాపంబులాచరించిరి చెప్పుమనిన నాతండిట్లనియె.

సీ॥ దేవతాదూషకుల్ ద్విజవిరోధులు గోహరుల్ పరసతి గోరువారు । మద్యపాయులు గురుమానవ హింసకుల్ ధర్మచోరులు పాపకర్మరతులు । పరధనాసక్తులు బంధువిరక్తులు గురునింద జేసిన క్రూరమతులు । మిత్రవంచకులు స్వామిద్రోహచిత్తులు మాంసవిక్రయులు యీ మనుజులరయ । శివుని నిందించు చండాడి చెనటివీడు।జీవహింస యొనర్చిన చెడుగువాడు । భక్తజనులను దిట్టిన పాపివీడు । ధర్మశూన్యుండు వీడునో ధర్మరాజా॥

సీ॥ వాసుదేవునినైన వామదేవునినైన సేవించి చూడని చెనటి వీడు।
కరకంఠునేనియు కంజాక్షునేనియు పూజింపలేని దుర్బుద్ధి వీడు
మామనోహరునేను వామనోహరునేని పొగడనేరని క్షుద్రబుద్ధి
వీడు । కేశవుగుడికేని నీశునిగుడికేని నడవనేరని నీచ నరుడువీడు

పీరలందరు జూదరి వారువారు । కానులకు పిల్లలమ్మిన కలుషమ
తులు । వీరు మాతాపితరులను దూరువారు । వారు కులకాంతల
ను వీడువారు దేవ॥

వ॥ అనిన విని మండిపడుచు విజ్ఞానేశ్వరంబను ధర్మశాస్త్రిను సారంబు
గా పరీక్షించి భటులం జూచి యిట్లనియె.

తో॥ గృహదాహకులను గురుద్రోహులను కీలికీలలను గాల్చి
మహిమమీరగను పరసతిబట్టిన మనుజుల పెనముల జేర్చి- శంకర।
విద్యయునన్న ముకన్యలనమ్మెడి విప్రుల కొనపులగాల్చి
మద్యపానులను మాంసభక్షకుల మరిమరి కండలు జీల్చి॥ శంకర॥
పగగొని భ్రాతల బాధులదూరిన పాపుల గొండల ద్రోసి
వగబోగులగ వ్యభిచారులనందరి వసుసనగ్నిబడ వేసి॥ శంకర॥
మిగిలిన ఖలులను మీమీ నేర్పులు నెరయునటుల కావించీ
మిగులబాధల జెందజేయుడీ మేరమీరకను మించీ॥ శంకర॥

వ॥ అని యివ్విధంబున భటాగ్రేసరుండగు వీరసేనున కాజ్ఞయిచ్చి తన
వ్రేలిముద్రిక నొసంగిన భక్తింగైకొని దండధరునకు బ్రణమిల్లి య
వ్వీరుండరుదెంచి తద్వృత్తాంతంబాతయు కింకరుల కెరింగింప వారు
నుం జెలరేగి ప్రాస ముసల ముద్గర భిండివాల గదా దండ ధనుర్బా
ణ కృపాణకరపత్రి ప్రముఖ నిఖిల సాధనంబులు గైకొని లంఘించు
చు బెడబొబ్బలిడుచు వెడనవ్వుల నవ్వుచు ముష్టిఘాతంబులం బా
ధింపుచు బెదరు నటుల నారకులం గొట్టుకొనిపోయి యన్నగరి ద
క్షిణ ద్వారంబునందునం బడద్రోసి ఘోరంబుగా బాధింపుచుండు
రని ధర్మ ప్రసంగుండు తెల్పిన విని సానందుండు విస్మయంబంది
మానివరున కిట్లనియె.

తో॥ ఓమునినాథా మీపల్కులు విన నామది చోద్యంబయ్యెగా
భూమిలోన పుణ్యాత్ములు సుఖములు బొందుటమేలయ్యెగా॥

ఘోరదుఃఖముల గుందు ఖలులపై గొంచెము శివ కృపరాదా
దాసిజూపకయుంట జూడగా దద్దయుకష్టముగాదా॥ శంకర॥

కాఫీరాగం—చతురశ్రగతి

హరునకు తగునా సరియిది యగునా । ధరఖలులపయి నింతటి పగజనునా॥ హ॥

పురహరునకు యెందరు సరియన మౌని । వరవినయము ద్ధరణీ స్థలిని॥ హ॥

వ॥ అని యివ్విధంబున ననుచు నమ్మునులం గని.

తో॥ మునివరులారా మీరల్లందరును మోదంబలరగ లెండూ
యినపుత్రునిపురి జూడగబోవుద మింపుగనాతో రండూ॥

వ॥ అని మోదంబరుచుకొని దయార్ద్రచిత్తుండగు నీశ్వరు నిట్లని విను
తించె.

క॥ పరమేశ్వర గిరిజాధిప । కరకంఠ త్రినేత్రయీశ కామహరశివా
పరమదయానిధి సురనుత । వరమానిస్తోత్రపాత్ర వాసుకిహారా॥

దర్వు—శ్రీరాగం—ఆది.

పరమేశ్వర కరుణాకరశివ । కరకంఠపుర హరభూరిహర । సారె వేడినారా । నేరమేర బ్రోవరారా॥ పర॥

చేరి వేడినారా రార క్లేశదూర భూరిభుజగభూష బ్రోపుర ఘనపోష తారకేశధార సూరివరవినుత । చేరికొల్తునిన్నే శివాభక్తపోషా॥ పర॥

వ॥ అని భక్తజనవశంకరుండగు శంకరుండనమనంబునం ధ్యానించుచుండ స్తోత్రప్రియుండగు కాలకాలుండు సానందుని మనోభీష్టం బెరింగి కైలాసంబునుండి పుష్పకంబు బంపిన నచ్చటిమునివరులతోడ సానంద ఋషివృషభుండు న వ్విమానంబధిష్టించి వేణువీణా గానంబులును మంగళతూర్యంబులును పుణ్యాంగనాజనాశీర్వాదవిశేషనాదంబులును నొక్కుమ్మడి మ్రోయవృషభధ్వజంబు మెరయ కదలియమపురంబున కరుగుచుండె నంతనక్కడ।

తో॥ సకలధర్మములు శంకల్పదీర్చెడి సంయమివరులు చెలంగగా
నొక్కవైపున గంధర్వులు యక్షులు నొనరగతను గొలువంగా॥ శం॥
వలసినకార్యములెల్ల జేయుచును వలనుగ భూతములుండా
కలస్వనంబులతో గంధర్వులు బలుగానము జేయుచునుండా॥ శంక॥
కంకణరవము లెసంగ చామరలు గరుడకామినులువిసరా
పొంకముగా వేదములుజదువుచును భూసురవర్యులు ముసరా॥ శంక॥

వ॥ ఇట్లు పరమానందంబున గొలువుదీరి సింహాసనంబున గూర్చునియుండు సమయంబున దద్దాస్థానమంటపద్వారంబునకు నారదుండే తెంచిన ద్వారపాలకులు తద్వృత్తాంతంబు దెలుపనతండు॥

తోహర॥ నారదమౌనికి నెదురుగజని సంతసమున దాదోడ్తెచ్చి
చారుతరంబగు గద్దియెనునిచెను చయ్యన మ్రొక్కుచు మెచ్చి॥ శం॥
నారదసంయమివర మీరిచటికి జేరినంతమాత్రమునా
దీరెపాపములు ధన్యతగాంచెడి తెరవుగంటి చిత్రమునా॥ శంక॥
ఏమికార్యమునకై యిటువచ్చితి రింపుగ నాతో జెపుడు॥
నేమముతోడుత జేసెదనన ముని శేఖరుడిట్లనెనపుడూ॥

మ॥ ఘనుడుర్ శంకరమంత్రసిద్ధుడు లసత్కారుణ్యచిత్తాబ్జుడ
త్యనఘుండున్మునిసార్వభౌముడును నా సానందమౌనీశ్వరుం

డినపుత్రోత్తమత్వోత్సరంబుగనగా నేతెంచు దానిప్పుడిం
కనునీపాపులసందడి న్గోనుచు వీకఁ జేరు కైలాసమున్

వ॥ యివ్విధంబునబల్కిన నారదుంజూచి శమనుండిట్లనియె॥

శో॥హార॥ పంకజాసన ప్రముఖులనరసిన భక్తుడు భృగుమునికంటె
కొంకక తా ప్రతిసృష్టియొనర్చిన కుశికతనయఋషికంటె॥శంక॥
శిష్టుడైన శాండిల్యునికంటె శ్రేష్ఠుడు గౌతముకంటె
సిష్టుండైన వసిష్ఠునికంటె నిరుపమానుడేకంటె॥శంక॥
వనజాసనునకు తనయులైన ఋూనంటివారలీపనికీ
చనుదెంచిన మాతరమే వర్ధన సరసాంజే యీమునికీ॥శంకర॥
వింతగాను వినుపించితిరిప్పుడు వినుమని చింతజనించెన్
పంతముతో మతి సానందుఁ డీ పనినేమని యూహించెన్॥ శం॥
ఎండమావులందలి జలముల నొకకుండకు బోయుగవచ్చున్
కుండలీంద్రు నొకయెట్టివిధంబున గొబ్బున మార్పగవచ్చున్॥ శంక॥
తామరతూడులచే నొకమదకరి దప్పగ గట్టగవచ్చున్
భీమతరంబగు నగ్నికీలనొక పెట్టున ప్రింగగ వచ్చున్।
గాని నారకుల బాధలు మాన్పగ గాని కార్యమెంతయును
పూనికనాకును దేవవిభుఁడు హరిపొందుపడజేసి సుమంతయునూ॥
సానందుని కీపని దప్పింపగ శక్యము గాదు మునీంద్రా
పూనికతాఁ జేయుగ దలచిన పనిపొసగదు విబుధేంద్రా॥

వ॥ అనియీరీతి యముండు పల్కుపల్కులనువిని కలహాభోజనుండు
జలజాప్తతనయుం దీవించి చనినపిమ్మట సానందుం డర్కనందను
మందిరంబున కేతెంచి యచ్చటచ్చట నాడు ముచ్చటలాలకింపుచు
వచ్చుచున్నసమయంబున యుప్పురజనంబులు విమానంబున ముని
బృందసమేతుండై యున్న సానందునింగని యిట్లని వితర్కించిరి॥

సీ॥ వచ్చెవిమానంబు జెచ్చెరనిచటికి యెవ్వరిదో యేరికెరుగరాదు
యనుచు నందునగలయమహాత్మనిజనమధ్యమున వెల్గుచుండెడి మునిని
జూచి। పురుహూతుడో కాక భూతేశుడో కాక వైకుంఠుడో కాక
వనజభవుడో। వజ్రాయుధంబును వరత్రిశూలంబును చక్రంబు రాజ
హంసమును లేదు। గానమును నారదు కుప లెక్క కాలుతోడ। వచ్చు
సానందుడిచటికివచ్చునంచు నాతడితడెయగునని యనుచునుండ వ
చ్చెనటకు విమానంబునిచ్చలలర॥

వ॥ ఇట్లు పురంబు ప్రవేశించు సానందుం జూచి దూతలు ధర్మరాజుతో
దెల్పిన నతం డతని రాకకు వితర్కించుచు నారద వచనంబులు ద
లపోయుచు వేరుపాయంబు దోచమి నాతని ప్రసన్నుంగా జేయ
సమకట్టి.

తో॥ తనరగపూజా ద్రవ్యములెల్లను బారతతోగొని వేగా
మునికులతిలకు నికర్ఘ్యపాద్యముల ముచ్చటలలరగ నిడగా॥ శం॥

వ॥ మనమున నెంచి యెదురేగి సకల ముని వనబృందంబు నను ను
దారద్రుమంబున లెనున్న సానందుంగాంచి ముకుళితకరకమలుండై.

క॥ శరణుమునీశ్వర త్వత్పద। సరసిజముల కెరగినుతులు సలిపెద ద
యతో। సరగున మీరలు నుత్సురి। కరుదెంచుట శుభము లె
గె యనఘచరిత్రా॥

గీ॥ పిచ్చుగుంటపైని వచ్చుగంగవితాన। నన్ను ధన్యు జేయ నెన్ని మీర
నాడుపట్టణంబునకు జనుదెంచుట। యేమెనన్ను పాపమెల్ల బాసె॥

తో॥ అని నుతియింపగ సంతసమందుచు నతడు సందియము విడచీ
యిననుతుకరమును గరమునబట్టుకు నేనుగువాకిలి గడచీ॥ శంకర॥

కాంచనమణిమయ మంటపమందున గద్దియపై గూర్చుండి
పంచముఖుని శివుశంకరు నుదిలోపలను దలంచుచునుండీ॥ శం॥
శమనుని గనుగొని యిష్టానోష్ఠిని సంతసమందుచునుండా
యముడా మునిపతి గనుగొని పలికెను నతిసంతసమొదనిండా॥ శంక॥

దర్బ్వ ఆది—హిందూస్తాని

మునివరా యిదే వీనిపించూ - పనియేమో యిటు రాంచూ॥
ఘనదయా మనుష్యాలనించు . మనసిని విని వేడ్క॥ ముని॥
సుబ్బరామాయాఖ్య పోవ - గొబ్బునదెల్పు మృదుభాషా॥ ము॥

వ॥ అని యిట్లు యముం డనుడీవిన బుడుతనెలదాల్పు బత్తుండగు జడ దారి యిట్లని నుడివె. నీపురంబు గన గరంబు మనంబునముదంబుండ ముందు వచ్చితినన యముండిచ్చహెచ్చిన చింతతో.

ముఖారి—అట.

తీరె మనము పురికినాను । చేరి మానినర్ చెరచుర్॥ తీరె॥
నారదుండు దెల్పినపుడె । జేరనై తిగా యీశుర్॥ తీరె॥
పిలువనట్టి పేరంటముకూ । వెలయ పెద్దగా వచ్చెర్॥ తీరె॥
యేమిసేతు యేమనందు । కామవైరి నర్ గావడా॥ తీరె॥

వ॥ అని యిట్లు మనంబున నూహించి మరియును.

తో॥ సురపతిసంపద వార్థిపాలుగా చూరబుచ్చెగా నొకడు
చిరశతక్రతుండైన నగేశుని చిలువగ జేసెగ నొకడూ॥ శంకర॥
చీకాకొందగ సముద్రజలముల చేరగ్రోలెగద నొకడూ॥

సీ॥ వచ్చెవిమానంబు జెచ్చెరనిచటికి యెవ్వరిదో యేరికెరుగరాదు యనుచు నందునగలయమ్మానిజనమధ్యమున వెల్గుచుండెడి మునిని జూచి। పురుహూతుడో కాక భూతేశుడో కాక వైకుంఠుడో కాక వనజభవుడో। వజ్రాయుధంబును వరత్రిశూలంబును చక్రంబు రాజహంసమును లేదు। గానమునునారదుడుపల్కెఁ కాలుతోడ। వచ్చు సానందుడిచటికివచ్చునంచు నాతడీతడెయగునని యనుచునుండ వచ్చెనటకు విమానంబునిచ్చలలర॥

వ॥ ఇట్లు పురంబు ప్రవేశించు సానందుం జూచి దూతలు ధర్మరాజుతో దెల్పిన నతం డతని రాకకు వితర్కించుచు నారద వచనంబులు దలపోయుచు వేరుపాయంబు దోచమి నాతని ప్రసన్నుంగా జేయ సమకట్టి.

తో॥ తనరగపూజా ద్రవ్యములెల్లను బారతికోగొని వేగా మునికులతిలకు నికర్ఘ్యపాద్యముల ముచ్చటలలరగ నిడగా॥ శం॥

వ॥ మనమున నెంచి యెదురేగి సకల ముని వనబృందంబు నడుమ నుం దారద్రుమంబున లెనున్న సానందుంగాంచి ముకుళితకరకమలుండై.

క॥ శరణుమునీశ్వర త్వత్పద। సరసిజముల కెరగినుతులు సలిపెద దయతో। సరగున మీరలు నుత్సురి। కరుదెంచుట శుభము లెస్స గ యనఘచరిత్రా॥

గీ॥ పిచ్చుగుంటపైని వచ్చుగంగవితాన। నన్ను ధన్యు జేయ నెన్నిమీర నామపట్టణంబునకు జనుదెంచుట। యేనొనర్చు పాపమెల్ల బాసె॥

తో॥ అని నుతియింపగ సంతసమందుచు నతడు సందియము విడచీ యినసుతుకరమును గరమునబట్టుకు నేనుగు వాకిలి గడచీ॥ శంకర॥

కాంచనమణిమయ మంటపమందున గద్దియపై గూర్చుండి
పంచముఖుని శివుశంకరు మదిలోపలను దలంచుచునుండి॥ శం॥
శమనుని గనుగొని యిష్టాగోష్ఠిని సంతసమందుచునుండా
యముడా మునిపతి గనుగొని పలికెను నతిసంతసమొదవిండా॥ శంక॥

దర్బ్యా ఆది—హిందూస్థాని

మునివరా యిదే వినిపించూ - పనియేమో యిటగాంచూ॥
ఘనదయా మమ్మేలనించు . మనగిని విని వేడ్క॥ ముని॥
సుబ్బరామాయాఖ్య పోవ - గొబ్బున దెల్పు మృదుభాషా॥ ము॥

వ॥ అని యిట్లు యముం డనుడి విన బుడుత నెలదాల్పు బత్తుండగు జడదారి యిట్లని నుడివె. సిపురంబు గన గరంబు మనంబున ముదంబంది మున్దు వచ్చితినన యముండిచ్చ హెచ్చిన చింతతో.

ముఖారి—అట.

తీరె మనము పురికి నాకు । చేరి మాని నట చెరచుట॥ తీరె॥
నారదుండు దెల్పినపుడె । జేరనైతిగా యీశుట॥ తీరె॥
పిలువనట్టి పేరంటముకూ । వెలయ పెద్దగా వచ్చెట॥ తీరె॥
యేమి సేతు యేమనందు । కామవైరి నట గావడా॥ తీరె॥

వ॥ అని యిట్లు మనంబున దుఃఖించి మరియును

తో॥ సురపతిసంపద వార్ధిపాలుగా చూరబుచ్చెగా నొకడు
చిరశత్రక్రతుండైన నరేశుని చిలువగ జేసెగ నొకడూ॥ శంకర॥
చీకాకొందగ సముద్రజలముల చేరగ్రోలెగద నొకడూ॥

ప్రాకటముగను త్రిశంకుతనయు గఘుబాధ పెట్టెగద నొకఁడు॥ శం॥
చిత్తజన్మగురుఁడైన రమాపతి శిరముదన్నగా నొకఁడూ
కుత్తుకలంటగ గోసెనుగద రాజోత్తము లందరి నొకఁడూ॥ శంకర॥
కావున వీరల చెల్మిగూడ దిక గతిదోచదు నాకెట్లూ॥
యీవసుధామరు డేమిసేయునో యెటుల జెపుదు ముచ్చట్లు॥ శం॥

వ॥ అని తన మనంబున ఖిన్నత్వంబునొంది సానందుం గనుగొని తమ యిష్టప్రకారంబుగా మత్పురంబు జూపుఁడని పలికి కింకరులతో నీ వృత్తాంతంబంతయు మన నగరంబున సాటుండని సెలవొసంగి పనిచె తదనంతరంబ.

ఖరహరప్రియ—ఆదితాళం.

౧ మునివరుతో నంత ముకుళితకరుఁడై । చనిపశ్చిమ ద్వారా మునకును యముడనె॥ ముని॥

౨ వీరలు పుడమిని సూరివర్యసేవ । చేసి చేసిన పుణ్యజనులీ సుగుణులు॥ ముని

3 అనఘా వీరలు ననయము నిశుని । మనమున దలచు భక్త జనులీపుణ్యులు॥ ముని॥

౪ నిరతము బొంకని సరసులు వీరలు । పరమపుణ్యులు శివభక్తులు వీరలు॥ ముని॥

౫ ప్రేమతో గుఱ్ఱాసుబ్బరాయ నేలెడి । శ్రీమహేశునిపూజ చేసెటి ధీరులు॥ ముని॥

వ॥ యముండిట్లు సానందఋషిచంద్రునకు ప్రాక్పశ్చిమోత్తర ద్వారంబులం గాంచు పుణ్యపురుషుల చరిత్రంబు దెల్పిన విని విని సంతసించి యిట్లనియె.

తో॥ యిచ్చటగల్గిన వింతలపుణ్యాం నెల్లను జూచితి కా
చెచ్చెర యీమ్యాపాకము జూడగ జేసుదమని ముదుగోంకా॥
స్వామీ మీారలు చూడగూడ గది చాలా పాప వెలవ్రా
యేమి జెప్పుదును కలగోనైనను యోచగూడదతి బలువ్రా॥ శంకర॥
అనవిని శమనుని గనుగొని యపుడా మునివరు డిట్లని పలికె
చనవలెచూడగ నద్దపు మాటలు చాలును రమ్మట నిలకే॥ శంకర॥

వ॥ అన యమునిగా భయ బునొంది మారు మాటాడనేరక నతనిం
దోడ్కొని పాపజనయుక్తంబగు దక్షిణద్వారంబు బ్రవేశించి.

ద్విపద — కీరవాణి. ఆటతాళం.

వనుచూడ నచ్చట జను దూతలల్ల గనుగొని ద్వారంబు
గ్రక్కున దెగున । తి రస చయ చే రపుగ దాక నమితకష్టముగ
ల్గునాగుహాజూపి । చూచి తేము వా చోద్య బుగాను యీచికటుల
కోన । వెంతయు వేగ పోపదము పోద
పించు కరగహిక్షించ ।
దూతలుగల్గగా
నుగి

క॥ వీరికి శివపంచాక్షరి ధీరతకర్ణములఁ జొనిపి తేజంబెసఁగన్
ఘోరమగుపాపమంతయు । దీరునటుల జేతునాది దేవుని కరుణన్॥

గీ॥ అనుచు సానందుఁడప్పుడు నాత్మలోన । దలచి పరమేశుధ్యానించి
నెలయఁ గరక । వారలెల్లరు వినగను వారు దేవు । మంత్రపఠనం
బొనర్చె సమ్మోదివరుఁడు॥

॥ మునివరుఁడిట్లుల మంత్రపఠనమును ముదమున జేసినమీఁదీ
ఘనమగు పాపులచెవ్వుల దూరినను కష్టములెల్లను దీరీ॥ శంకర॥
కాలుఁడుమనమున చింతనొందగను కిడునడి నారకులెల్లన్
వాలాయంబుగ రుద్రరూపములు వహియించిరి రంజిల్లన్॥శంకర॥
భూరిగ తమతమ దేహకాంతులటు పొంకముగగను వెలుగంగా
కోరి విమానారూఢులై రితమ కోరికలనుదీరంగా॥ శంకర॥
కైలాసంబున కేగుచునుండగ కాలుని సమ్మగిగాంచీ
[illegible] రింపుము నమ్మన సంఘము తాదీవించీ॥ శంకర॥
వీరలు పుడమిని నూరినమ్మ [illegible] గనముతోడన్
గుణులు॥ ముని
[illegible] గాడన్ ॥ శం॥

3 అనఘాశీరలు ననయము సిసుని । మనమున దలచు భక్తజ
నులీపుణ్యులు॥ ముని॥

4 నిరతము శంకరుని సరసులు వీరలు । పరమపుణ్యులు శివభ
క్తులు వీరలు॥ ముని॥

5 ప్రేమతో గుట్టు సుబ్బరాయనే లెకి । శ్రీమహేశునిపూజ చే
సెటి ధీరులు॥ ముని॥

వ॥ యమునిట్లు సానందఋషిచంద్రునకు ప్రాక్పశ్చిమోత్తర ద్వారం
బులంగాంచు పుణ్యపురుషుల చరిత్రంబు దెల్పిన విని విని సంతసిం
చి యుటనియె.